# 'మా భూమి' తీసుకుంటే మాకు చావే గతి



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 16 ఏప్రిల్, 2026 | పేజీలు : 08

# ఎల్లారెడ్డిపేటలో అరైవ్ అలైవ్ కార్యక్రమం...



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:**జిల్లా ఎస్పీ మహేష్ బి గీతె ఆదేశాల మేరకు ట్రాఫిక్ నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు పరిచేందుకు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా డిఎస్పీ నాగేంద్రచారి హాజరై మట్లాడారు. రోడ్డు బద్రత మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, హెల్మెట్, సీటు బెల్టు ధరించి జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలన్నారు. స్థానిక రాచర్ల జ్ఞానదీప్ పాఠశాల విద్యార్థులచే మానవహారం నిర్వహించి, ట్రాఫిక్ నిబంధనలపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రోడ్డు మార్గాల్లో సూచిక బోర్డులు అమర్చారు.

**చలి వేంద్రం ఏర్పాటు**

మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయగా, డిఎస్పీ నాగేంద్ర చారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆయన వెంట సిఐ వెంకటేష్, ఎస్సై, ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో మెరిసిన ఆల్ఫోర్స్ సిబిఎస్ఇ విద్యార్థులు



**ప్రజాపక్షం/కరీంనగర్** :సిబిఎస్ ఈ ఫలితాలలో కరీంనగర్ ఆల్ఫోర్స్ విద్యార్థులు జాతీయస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈ మేరకు వావిలాల పల్లిలోని ఆల్ఫోర్స్ టైనీ థాట్స్ స్కూల్లో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పటిష్టమైన ప్రణాళికలతో బోధించినట్లయితే సంచలనాత్మక ఫలితాలను సాధించవచ్చని అన్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు చాలా చక్కటి ప్రణాళికతో, అత్యుత్తమ బోధన సిబ్బందితో బోధన అందిస్తూ జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మక పరీక్షల్లో ప్రశంసనీయమైన మార్కులను సాధింపచేస్తున్నామని అన్నారు. బుధవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ హై స్కూల్ కి చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. 103 మంది విద్యార్థులు 500 మార్క్యులకు గాను 450 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో నూతన చరిత్రను సృష్టించారని తెలిపారు. సానీక494, ఆదిత్య492, ఎం.శ్రీహిత, ఏ.హర్ష, ఏ.శ్రీనిత 490 మార్కులు, కే.ఓం కార్తికేయ, కె.అస్మిత, కే.అభిజ్ఞ 488 మార్కులు, ఏ.స్వరవిస్మృతి 487 మార్కులు, ఎం.శ్రీగౌరీ 486 మార్కులు, కె.వర్ధిని 485 మార్కులు, ఉదయశ్రీ వి.అభిరామ్ 484, కే.మోక్స్, జి.సాయి సుశేన్ ఈ ప్రమేష్ రెడ్డి 483 మార్కులు సాధించారని, విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో నూరు శాతం మార్కులు సాధించారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# విత్తన కొరత రానివ్వం



జిల్లాలో రాబోయే వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులకు విత్తన కొరత లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని దీంతోపాటు నాణ్యమైన విత్తనాలను తమ సంస్థ ద్వారా అందిస్తామని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి పేర్కొన్నారు.

వివరాలు మెయిన్‌లో...

# 17న పెద్దపల్లిలో భారీ ఉద్యోగ మేళా

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ నెల 17 ఏప్రిల్ 2026న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రత్యేక జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.టాస్క్ (TASK) రీజినల్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఈ డ్రైవ్‌లో ప్రముఖ కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయని,ఈ నెల 17న శుక్రవారం ఉదయం 10:00 గంటల నుంచి పెద్దపల్లి టాస్క్ (TASK) రీజినల్ సెంటర్, పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో గల టాస్క్ సెంటర్ లో డిప్లొమా,ఐటీఐ,ఎంబీఏ పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగాలకు అర్హులని, ఈ డ్రైవ్‌లో ఏజే సొల్యూషన్, వార్కస్ ఈవీ మోటార్స్), మెగా ఇంజనీరింగ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల ప్రతినిధులు పాల్గొని, ఇంటర్వ్యూల నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేస్తారని కలెక్టర్ తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ వెంట రెండు సెట్ల లేటెస్ట్ రెజ్యూమ్, అభ్యర్థులు తప్పనిసరిగా ఫార్మల్ డ్రస్‌లో ఇంటర్వ్యూకు హాజరు కావాలని, నిర్ణీత సమయం కంటే ముందుగానే వేదికకు చేరుకోవాలని, జిల్లాలోని అర్హత కలిగిన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ కంపెనీలలో ఉద్యోగాలు పొందాలని, మరిన్ని వివరాల కోసం పెద్దపల్లిలోని టాస్క్ రీజినల్ సెంటర్‌లో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఠాగూర్ సినిమాను మరిపించిన 'వన్'హాస్పిటల్ వైద్యుల తీరు



నగరంలోని కోర్టు రోడ్డులోని వన్ హాస్పిటల్ వైద్యుల తీరు ఠాగూర్ సినిమాను మైమరి పించిందని చనిపోయిన మహిళలకు వైద్యం అందిస్తున్నట్లు న టిస్తూ చికిత్స పేరుతో డబ్బులు వసూలు చేసే కా ర్యక్రమానికి వన్ హాస్పిటల్ యాజమాన్యం తెరలేపింద ని వన్ హాస్పిటల్ చర్య మానవత్వాన్ని పూర్తిగా దెబ్బ తీ సే విధంగా ఉందని ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భాంవడ పల్లి యుగంధర్ ఒక ప్రకటనలో ఆరోపించా రు.

వివరాలు మెయిన్‌లో...

## రోడ్డుభద్రతపై పేరెంట్స్‌కు పోస్టుకార్డులు

**ప్రజాపక్షం/వీణవంక:**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బుధవారం గన్నుకుల మోడల్ స్కూల్ విధ్యార్థులతో నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలపై పోలీసులు అవగాహన కల్పించారు. అదే విధంగా రోడ్డు భద్రత నియమాలు పాటించాల్సిందిగా తల్లిదండ్రులకు పోస్టు కార్డులపై వ్రాయించి పోస్టు చేయించినట్లు వీణవంక ఎస్సై తెలిపారు.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన



**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్ నగర పరిధిలోని 4వ డివిజన్‌లో కరీంనగర్ గోదావరిఖని ప్రధాన రహదారిపై కరీంనగర్ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో బాగంగా డివిజన్ ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమ చేపట్టారు. మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, పరిమితికి మించి స్కూల్ పిల్లలను పాఠశాలలకు చేర్చే వాహనాలు, పాఠశాలల వద్ద ఓవర్ స్పీడ్, రోడ్ క్రాసింగ్ వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ టి.నరేష్, సిబ్బంది ఎ.లక్ష్మారెడ్డి, డివిజన్ కార్పోరేటర్ భూపతి రవీందర్, డివిజన్ నాయకులు సుంకిశాల సంపత్‌రావు, సాయిని తిరుపతి, బుర్ర హరీష్, నేరెళ్ల శ్రీనివాస్, బెజ్జంకి శేఖర్, భోగ రాజు, కుమార్‌లతో పాటు కరీంనగర్ రూరల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గురువుకు గురుదక్షిణగా ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/చొప్పదండి:**సీనియర్ పాత్రికేయులు 2006 నుంచి 2014 వరకు శారద స్కూల్‌లో ఉపాధ్యాయునిగా పనిచేసిన సంబోజీ శేఖర్ గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గురువుకు గురుదక్షణగా పూర్వ విద్యార్థులు రూ.2,10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా విధ్యార్థులు మాట్లాడుతూ తమ జీవితాలకు వెలుగు చూపిన దీప స్తంభం జ్ఞానం మాత్రమే కాదని, విలువలు నేర్పిన మహానుభావుడు తమ హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోయే ఆదర్శ గురువు అని గుర్తు చేసుకున్నారు. ఆయన అకాల మరణం తీరని లోటని, మమ్మల్ని విడిచిపోయిన ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్పూర్తిగా ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఆయన చూపిన మార్గంలోనే ముందుకు సాగుతామని, ఆయన చేసిన బోధనలు ఎప్పటికీ తమ జీవితాలకు మార్గదర్శకం అని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులందరూ కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. శేఖర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు జగన్మోహన్, రత్నాకర్, మల్లేశం, స్వప్నలు అభినందించారు.

## ఒలింపియాడ్‌లో గాయత్రి విద్యార్థులకు స్టేట్ ర్యాంక్, గోల్డ్ మెడల్స్



**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్:** గాయత్రి విద్యానికేతన్ విద్యాసంస్థల విద్యార్థులు యూనిఫైడ్ ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో విశేష ప్రతిభను కనబరిచి పాఠశాలకు మంచి పేరు తెచ్చిపెట్టారని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లాంటి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రజనీలు తెలిపారు. బుధవారం రోజున పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో వారు మాట్లాడుతూ పోటీల్లో విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించడం పాఠశాలకు గర్వకారణమని, ఏ. సాత్విక్ తేజ ఏడవ తరగతి రాష్ట్ర స్థాయిలో 13వ ర్యాంక్,డి శ్రీనికేష్ 1వ తరగతి, ఏ.ప్రణవ్ 1వతరగతి,టి. అవ్యాన్ సాయి 1వ తరగతి, కె. వేదశ్రీ 1వ తరగతి, సిహెచ్ .సుమతి 2వ తరగతి,కె. శ్రీనిత్య 3వ తరగతి, ఆర్. శివాంశ్ 4వ తరగతి),బీ. జశ్వంత్ (5వ తరగతి, ఎన్. శ్రీహిత 8వ తరగతి తదితరులు తమ ప్రతిభను చాటి గోల్డ్ మెడల్స్, టి. అవ్యాన్ సాయి ఇప్పటికే మూడు గోల్డ్ మెడల్స్ సాధించగా, బీ. జశ్వంత్ రెండు గోల్డ్ మెడల్స్ సాధించారని తెలిపారు.అనంతరం విద్యార్థులను గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్స్‌తో ఘనంగా సత్కరించారు. కేవలం పాఠ్యాంశాల్లోనే కాకుండా ఒలింపియాడ్స్ వంటి పోటీ పరీక్షల ద్వారా విద్యార్థులలో లోతైన ఆలోచనా శక్తి, విశ్లేషణాత్మక నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గాయత్రి విద్యానికేతన్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ఇలాంటి పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్ , వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక మరియు మ్యాథ్స్ టీచర్ నవ్య పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల విజయాలకు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల నిర్వహణను అభినందించారు.ఈ విజయాలు గాయత్రి విద్యానికేతన్ విద్యాసంస్థల విద్యా ప్రమాణాలను మరోసారి నిరూపించాయనీ వారు అన్నారు.

## 18న తెలంగాణ ఉద్యమకారుల సదస్సు

### ముత్తారం మండల ఉద్యమ కారుల అధ్యక్షుడు బండారి సుధాకర్

**ప్రజాపక్షం/ముత్తారం :** ఈ నెల 18న హైదరాబాద్ లోని తార్నాకలో డా. చీమ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సదస్సుకు ముత్తారం మండలం కు చెందిన ఉద్యమకారులు భారీగా తరలిరావాలని ఉద్యమ కారుల మండల అధ్యక్షులు బండారి సుధాకర్ కోరారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ కారుల సదస్సుకు ముఖ్య అతిధిగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ విజయశాంతి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు.సదస్సులో ఉద్యమకారులకు శుభవార్త ప్రకటించే అవకాశముందని ఆయన అన్నా రు. ఉద్యమ కారులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతంచేయాలనిసూచించారు.అదేవిధంగాసోషల్‌మీడియా ద్వారాసదస్సునువిస్తృతంగా ప్రచారం చేయాలని కో రారు.

## సాగునీటి విడుదలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** తెలంగాణ ప్రభుత్వ నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు, పెద్దపల్లి జిల్లా పరిధిలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కాకతీయ కాలువ ద్వారా డి83, డి86 కాలువలకు సాగునీటిని విడుదల చేసినట్లు జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.యాసంగి సీజన్‌కు సంబంధించి ఇది చివరి విడత 8వ విడత నీటి విడుదల ఏప్రిల్ 15 నుండి వరుసగా 5 రోజుల పాటు సాగునీరు అందిస్తామని, వివిధ మండలాల రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని, ముఖ్యంగా మొక్కజొన్న,ఆలస్యంగా వేసిన వరి పంటలను కాపాడేందుకు ఈ తడిని విడుదల చేయడం జరుగుతుందని,మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,చీఫ్ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష రైతుల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, నీటి విడుదల కోసం ప్రత్యేక కృషి చేశారని తెలిపారు.సాగునీరు కాలువల చివరి ఆయకట్టు వరకు చేరేలా ఇరిగేషన్ శాఖ సిబ్బంది నిరంతరం విధుల్లో ఉంటారని, నీటి పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షక ఇంజనీర్ ఇరిగేషన్ సర్కిల్, పెద్దపల్లి జిల్లా ఇరిగేషన్ అధికారి సమన్వయం చేసుకుంటూ,కాలువల ద్వారా విడుదల చేసిన నీటిని రైతులు పొదుపుగా, క్రమ పద్ధతిలో తమ పొలాలకు ఉపయోగించుకోవాలని, నీటి విడుదల సమయంలో క్షేత్రస్థాయి సిబ్బందికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించి,పంటలను సమృద్ధిగా పండించుకోవాలని జిల్లా నీటిపారుదల శాఖ అధికారి శ్రీనివాస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలి

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజ్ పల్లి గ్రామంలో నివసిస్తున్న గిరిజనులు గూడు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తమకు వెంటనే స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సర్పంచి స్పందించి ఇక్కడి విషయాన్ని ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి నిరుపేదలైన ఇల్లు లేని గిరిజన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ సందర్భంగా గిరిజన కులస్తులు మాట్లాడుతూ దశాబ్దాలుగా తాత్కాలిక నివాసాల్లో,పూరి గుడిసెల్లో జీవనం సాగిస్తున్నామని, వర్షాకాలంలో తమ పరిస్థితి వర్ణనాతీతంగా ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అర్హులైన వారికి ప్రాధాన్యత :** ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద సొంతంగా ఇల్లు లేని నిరుపేదలైన ఎస్సీ,ఎస్టీ 100% ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరుతున్నారు.

**అధికారుల సర్వే :** ముత్తారం మండలం అధికారులు క్షేత్రస్థాయిలో శాత్రాజ్ పల్లి లో పర్యటించి, నిజమైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేయాలని గ్రామ గిరిజనులు వేడుకుంటున్నారు.

## సురక్షిత ప్రయాణమే 'అరైవ్ అలైవ్' లక్ష్యం...

**ప్రజాపక్షం/వీర్నపల్లి:**సురక్షిత ప్రయాణమే 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని వీర్నపల్లి మండల ఎస్సై వేముల లక్ష్మణ్ అన్నారు. 'అరైవ్ అలైవ్' థీమ్‌తో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేదుకు స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రధాన కూడలి వద్ద పెద్ద ఎత్తున మానవహారాన్ని బుధవారం నిర్వహించారు. ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా ట్రాఫిక్ నిబంధనలు పాటి స్తూ,హెల్మెట్, సీటు బెల్టు ధరించి సరక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని కోరారు. ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి రోడ్డుకు అడ్డుగాఉన్న చెట్లను నరికివేసి, వాహనదారులకు రోడ్డు క్లియర్‌గా కనబడేలా చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## ప్రతిభ కనబర్చిన కెజిబివి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభినందన

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కెజిబివి) విద్యార్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం అభినందించారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలు విడుదల కాగా, జిల్లాలోని ప్రథమ సంవత్సరంలో సిరిసిల్ల కెజిబివి బీపీసీలో కీర్తన 436/440, మర్రిపల్లి కెజిబివి ఎంపీసీలో బీ మమత 466/470, రుద్రంగి కెజిబివిఎంపీసీలో జీ మమత 466/470 మార్కులు సాధించారు. తంగళ్లపల్లి కెజిబివిఎంపీ హెచ్ డబ్ల్యూఎల్ శృతికి490 /500, వేములవాడ కెజిబివి ఏఐఎంఎల్ లో అక్షిత 486/500, మర్రిపల్లి కెజిబివిలో జీ శ్యామల ఎంపీసీలో 984/1000 మార్కులు సాధించిన సందర్భంగా ఆ విద్యార్థులు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలువగా, వారిని అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్ణయించుకొని పట్టుదలతో కృషి చేస్తే విజయాన్ని సాధించడం సాధ్యమవుతుందని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జీసీడీఓ పద్మజ, స్పెషల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులకు జైలు శిక్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:**మద్యం తాగి ఆ మత్తులో వాహనాన్ని రోడ్డుపై అతివేగంగా జాగ్రత్తగా నడుపుకుంటూ పోయే మందుబాబులు ట్రాఫిక్ పోలీసులకు చిక్కితే జైలుకెళ్లడం ఖాయమే. మద్యం మత్తులో వాహనాలను నడుపుతూ రోడ్లపై తిరిగి ప్రమాదాలకు కారకులు కావొద్దనే ఆలోచనతో చట్టపరంగా కఠినశిక్షలను విధిస్తున్నారు.పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 33 మందిని బుధవారం స్థానిక కోర్టులో హాజరుపర్చారు. విచారణ జరిపిన సెకండ్ క్లాస్ ఇన్చార్జి జడ్జి మంజుల ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన కు చెందిన గడ్డలపల్లి మధుకర్ కు మరియు ధర్మారం మండలం పైడిచింతలపల్లి కి చెందిన కూన మహేష్ 3 రోజుల జైలు శిక్షను విధిస్తూ తీర్పునిచ్చారని ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ తెలిపారు. మిగతా 31 మందికి రూ.44,600/లు జరిమానా విధిస్తున్నట్లు తీర్పులో పేర్కొన్నారని పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ వివరించారు.

## పిఎంశ్రీ పాఠశాలలో 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమం

**ప్రజాపక్షం/వీర్నపల్లి :**మండల కేంద్రంలోని పీఎంశ్రీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు హర్యాన రాష్ట్ర సాంప్రదాయ దుస్తులు ధరించి, ఆ ప్రాంతానికి చెందిన ప్రసిద్ధ వంటకాలను ప్రదర్శించారు. విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ హర్యాన సంస్కృతి సంప్రదాయాలపై వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో జాతీయ ఐక్యత భావాన్ని పెంపొందిస్తాయని, భిన్న సంస్కృతులపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మౌనిక, గంగ శ్రీ, సంధ్య, స్వర్ణలత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/ వేములవాడ :** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని మూలవాగు ఇసుక రీచ్‌ను పట్టణ ఇన్స్పెక్టర్ వీర్రప్రసాద్ తో కలిసి డీఎస్పీ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇసుక తవ్వకాల విధానం, రవాణా అనుమతులు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 'మన ఇసుక వాహనం' ఆన్లైన్ విధానం ద్వారానే ఇసుక సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. అక్రమంగా ఇసుక రవాణా చేయడం, అనధికార నిల్వలు ఉంచడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు. ఇసుక రవాణాలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని డీఎస్పీ స్పష్టం చేశారు.

## అమర్నాథ్ యాత్రికులకు హెల్త్ సర్టిఫికెట్

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**అమర్నాథ్ యాత్ర 2026కు సంబంధించి యాత్రకు వెళ్లదలిచే భక్తులు తప్పనిసరి ఆరోగ్య ధృవీకరణ పత్రాన్ని కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పొందవచ్చని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ యాత్రకు వెళ్లాలనుకునే భక్తులకు ఈ సర్టిఫికెట్ తప్పనిసరి అని, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రత్యేక వైద్యుల ఆద్వర్యంలో యాత్రికులకు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య ధృవీకరణ పత్రం అందజేస్తామని తెలిపారు.

## మే 5న జమ్మికుంటలో హనుమాన్ శోభయాత్ర

**ప్రజాపక్షం/జమ్మికుంట:**జమ్మికుంట పట్టణం లో ఆనేక సంవత్సరాలుగా హనుమాన్ జయంతి ఉత్సవాలను ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తూ గత సంవత్సరం హనుమాన్, శ్రీరాముని భారీ విగ్రహాలతో హనుమాన్ స్వాములు తో జమ్మికుంట పట్టణ పురవీధుల గుండా ఒగ్గు కళాకారులు, మహిళా చప్పుడు, కోలాటాలతో పాటు వివిధ వేషధారణతో ఉత్సాహంగా నిర్వహించుకునే కార్యక్రమాన్ని, దానికి భిన్నంగా హిందుత్వాన్ని పెంపొందించే విధంగా వివిధ సాంస్కృత కార్యక్రమాలు అనేక రకాలైన విన్యాసాలతో మే ఐదో తారీకు మంగళవారం నిర్వహించుటకు హిందూ ఉత్సవ కమిటీ నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ బుధవారం ప్రకటనలో తెలిపారు.

## పిసిపిఎన్‌డిటి యాక్టును దుర్వినియోగం చేస్తే చట్ట ప్రకారం చర్యలు




**ప్రజాపక్షం/జమ్మికుంట:**హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రవణ్ బుధవారం జమ్మికుంట పట్టణంలోని మెగా డయాగ్నస్ సెంటర్ లోటస్ దయాగ్నిస్ సెంటర్ ను తనిఖీ చేశారు తనిఖీ లో భాగంగా సెంటర్ నిర్వాహకులకు పిసిపిఎన్‌డిటి ఆక్టును (గర్భధారణకు ముందు ప్రసవపూర్వ నిర్ధారణ పద్ధతులు లింగ ఎంపిక నిషేధం చట్టం, 1994.) పకడ్బందీగా అమలు చేయాలని రికార్డులను ఫారం ఎఫ్ లో పొందుపరచాలని ఒకవేళ రికార్డులు ఫారం ఎఫ్ లో పొందుపరచకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే వారి మీద పిసి పిఎన్‌డిటి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని,దయాగ్నిసిస్ సెంటర్ కు వచ్చే పేషెంట్స్ కు సరైన సౌకర్యాలు కల్పించాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడదని ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, సూపర్వైజర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన యూనివర్సిటీలో 'అరైవ్ అలైవ్' అవగాహన




**ప్రజాపక్షం/కొత్తపల్లి:**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం కరీంనగర్ జిల్లా పోలీసు శాఖ ఆద్వర్యంలో స్థానిక శాతవాహన యూనివర్సిటీలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రెవెన్యూ, మున్సిపల్, రవాణా శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్న ఈ రోడ్డు భద్రతా వారోత్సవాల 3వ రోజు కార్యక్రమానికి జిల్లా పోలీసు కమిషనర్ గౌస్ ఆలం ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 13 నుంచి 18 వరకు కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం యువతే ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరమని, దీనిని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలన్నీ పాటించాలని కోరారు. యూనివర్సిటీ విసి ఉమేష్ కుమార్ మాట్లాడుతూ విద్యాలయ ప్రాంగణం డ్రగ్ ఫ్రీగా ఉందని, ర్యాగింగ్ నిరోధానికి ప్రత్యేక కమిటీ పనిచేస్తోందని తెలిపారు. వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు క్యాంపస్ అంతటా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బాగంగా విద్యార్థులతో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు విద్యార్థులకు యూనివర్సిటీ విసి ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేశారు. కొత్తపెల్లి స్టేషన్ అధికారి (ట్రైనీ ఐపిఎస్) సోహం సునీన్, ఇన్స్‌పెక్టర్ బిల్లా కోటేశ్వర్, రిజిస్ట్రార్ సతీష్ కుమార్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన



**ప్రజాపక్షం/కరీంనగర్ :**పట్టణాల రూపు రేఖలు మార్చి, పట్టణ మౌలిక సదుపాయాలను మెరుగు పరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పథకానికి శ్రీ కారం చుట్టింది. ప్రభుత్వ గ్రాంట్ల పై ఆధారపడకుండా మా ర్కెట్ నిధుల సమీకరణ దిశగా పట్టణాలు, నగరాలను ప్రోత్సహించడానికి ఈ పథకం రూపొందించడం జరిగింది. ఈ నేపథ్యంలో కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ ఆద్వర్యంలో బుధవారం రోజు విడియో కాన్ఫరెన్స్ జరిగింది. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ కమీషనర్లు వేణు మాధవ్, ఖాదర్ మొహియుద్దీన్, ఎస్ఈ రాజ్ కుమార్, ఇంజనీరింగ్ విభాగం ఈఈ, డీఈలు పాల్గొన్నారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసిఎఫ్) పథకానికి సంబంధించి కేంద్ర గృహ నిర్మాణ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అన్ని రాష్ట్రాల మున్సిపల్ శాఖకు మార్గదర్శకాలను విడుదల చేస్తూ, స్కీం నియమ నిబంధనలు, ప్రాజెక్టుల గుర్తింపు, నిధుల సమీకరణ, వాటి వియోగం తదితర అంశాల పై దిశా నిర్దేశం చేశారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా పట్టణాల్లో చేపట్టబోయే ప్రాజెక్టుల పై మూడు ప్రధాన విభాగాలుగా విభజించి, పలు సలహాలు సూచనలు చేశారు. పట్టణాల అభివృద్ధి లో విప్లవాత్మక మార్పులు తెచ్చేలా మున్సిపల్ శాఖలు చర్యలు తీసుకోవాలని, ప్రాజెక్టులకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సంధర్బంగా కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థ లు తమ సొంత ఆధాయ వనరులను పెంచుకోవాలని సూచించారు. ప్రాజెక్టులను ప్రాధాన్యత గా ఛాలెంజ్ మోడ్ లో ఎంపిక చేసి పారదర్శకమైన సంస్కరణలు అమలు చేయాలన్నారు. ప్రతిపాదనలు మాత్రమే కాకుండా ఆదాయాన్ని సృష్టించే ప్రాజెక్టులను గుర్తించాలని స్పష్టం చేశారు.

# ఎంపి వంశీకృష్ణ చుట్టూ స్వార్థపరుల కోట

### మద్దికుంట మాజీ సర్పంచ్ సజ్జద్ తీరుపై నిప్పులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం నిస్వార్థంగా పనిచేసిన కార్యకర్తలకు అవమానం జరుగుతోందని,కొందరు నాయకులు తమ స్వార్థం కోసం గోడలా మారి ఎంపీని కలవనీయకుండా అడ్డుకుంటున్నారని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం ఆవేదన వ్యక్తం చేశారు.తురకల మద్దికుంట మాజీ సర్పంచ్ సజ్జద్ వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు.ఈ మేరకు బుధవారం ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బొంకురి కైలాసం మాట్లాడుతూ మంగళవారం జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని వివరించారు. ఎంపీ వంశీకృష్ణను కలిసేందుకు ఉదయం 7 గంటల నుండే అంబేద్కర్ విగ్రహం వద్ద వేచి చూస్తున్న తనను,సజ్జద్ కావాలనే అడ్డుకున్నారని ఆరోపించారు.కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ఎంపీ చేత పూలమాల వేయించి వెంటనే పంపించివేయడం తనను ఎంతగానో కలచివేసిందని అన్నారు.ఎంపీ ఎన్నికల సమయంలో మాదిగ సామాజిక వర్గానికి టికెట్ ఇవ్వాలని డిమాండ్ ఉన్నప్పటికీ, వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా 30 మందితో కమిటీగా ఏర్పడి పనిచేశానని,సొంత సామాజిక వర్గం వారిని కాదని మాల సామాజిక వర్గానికి చెందిన వంశీకృష్ణ కి అండగా నిలిచిన మొట్టమొదటి వ్యక్తిని తానేనని,మంత్రి వివేక్ వెంకటస్వామి కుటుంబంపై ఉన్న గౌరవంతోనే తాను పనిచేస్తే,నేడు అదే మాదిగ కులస్తుల ముందు తనను అవమానించడం ఎంతవరకు సమంజసం అని కైలాసం ప్రశ్నించారు. నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలను దూరం చేస్తే పార్టీ నష్టపోతుందని,తనకు జరిగిన అవమానం మరెవ్వరికీ జరగకూడదని ఆయన పేర్కొన్నారు.అన్ని కులాల వారు ఇలాంటి స్వార్థపరుల తీరుపై అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# భూ సమస్యల పరిష్కార దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :**భూ సమస్యల పరిష్కార దిశగా చర్యలు అధికారులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో పలు వ్యవసాయ భూములను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి లోని ఆన్లైన్ పెండింగ్ లు త్వరతి గతిన పూర్తి చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ రాముడు ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఆర్‌లో డిగ్రీ అడ్మిషన్లకు హెల్ప్‌లైన్ సెంటర్

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:**2026–2027 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ లో అడ్మిషన్ పొందేందుకు రూపొందించబడిన దోస్త్ నోటిఫికేషన్‌ను ఉన్నత విద్యామండలి మే 13న విడుదల చేయడం జరిగిందని, దోస్త్ ఆన్‌లైన్ అడ్మిషన్ ప్రక్రియలో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుటకు స్థానిక ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కరీంనగర్ జిల్లాకు సంబంధించి దోస్త్ డిస్ట్రిక్ట్ హెల్ప్‌లైన్ సెంటర్‌ను ప్రారంభించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. దోస్త్ మొదటి విడత ఏప్రిల్ 15వ తేదీ నుంచి మే 7 వ తేదీలోపు రెండవ విడత, మే 31 నుంచి జూన్ 15 వరకు ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. దోస్త్ మొదటి, రెండవ, మూడవ విడతలో ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్ట్ చేసుకున్న విద్యార్థులు జూన్ 20వ తేదీ నుంచి జూన్ 27వ తేదీ వరకు ఒరిజినల్ టిసి, ఇతర ధృవపత్రాలతో కాలేజీలో రిపోర్ట్ చేసి సీటు కన్ఫర్మ్ చేసుకోవాల్సి ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు 8639940661, 9949394913 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## ఠాగూర్‌కింగ్స్ టీంకు టీషర్ట్స్ స్పాన్సర్ చేసిన ఆవుదుర్తి మహేష్

**ప్రజాపక్షం/గంగాధర:**గంగాధర మండల కేంద్రంలో బుధవారం గంగాధర ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ స్పాన్సర్ ఎడ్ల అనిల్, అనూష్‌ల ఆద్వర్యంలో సర్పంచ్ వేముల భాస్కర్ తూము రాజు, మేచినేని నవీన్ రావులు పోటీలను ప్రారంభించారు. 15 రోజుల పాటు జరిగే పోటీల్లో 8 టీంలు పాల్గొంటాయని తెలిపారు. బుధవారం జరిగిన ఠాగూర్ కింగ్స్ , ఎస్ఎస్‌టీ శ్రీకాంత్ టీం మద్యలో జరిగిన మ్యాచ్‌లో ఠాగూర్ కింగ్స్ విజయం సాధించింది. ఈ సంధర్బంగా ఠాగూర్ కింగ్స్ టీంకు గంగాధరలోని శ్రీవరలక్ష్మి ట్రేడర్స్ యజమాని ఆవుదుర్తి మహేష్ టీషర్టులను స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ఠాగూర్, మడ్లపెల్లి రమేష్, ప్రశాంత్ రెడ్డి, విక్రమ్, మోతె శ్రీహరి, పెంచాల చందు, గుంటి సంజీవ్, పెరుక మహేష్, బాబి, మహేష్ ఆవుదుర్తి, పిట్టల ప్రవీణ్, పృథ్వి, మనోజ్, కిరణ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రోడ్డు సేఫ్టీ అవగాహనపై విద్యార్థులతో మానవహారం




**ప్రజాపక్షం/గంగాధర:**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రోడ్డు సేఫ్టీ అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం గంగాధర మండలంలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించడమే ఉద్దేశ్యంగా ఎస్ఐ వంశీకృష్ణ తెలిపారు. వివేకానంద పాఠశాల విద్యార్థులతో కలిసి గంగాధర ఎక్స్ రోడ్డు వద్ద మానవహారం నిర్వహించారు. రోడ్డు భద్రతా నియమాలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, ప్రజలు, పోలీసు సిబ్బంది తదితరులున్నారు.

## గంగాధర మండల బిజెపి నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/గంగాధర:**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు గంగాధర మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా గంకిడి చంద్రారెడ్డి, గుండెల్లి మల్లేశం, బొమ్మకంటి రాజిరెడ్డి, హర్ష రాజు, ప్రధాన కార్యదర్శులుగా తాళ్ల రాజశేఖర్, రేండ్ల శ్రీనివాస్, కార్యదర్శులుగా గాలిపెల్లి శ్రీనివాస్, జాతరకొండ మహేష్, జోగు అజయ్, సుద్దాల వంశీకృష్ణా రెడ్డి, కోశాధికారిగా ఆదిపెల్లి పృథ్వీ, కార్యవర్గ సభ్యులుగా మల్యాల పోచయ్య, పుల్కం లక్ష్మణ్, బత్తిని శ్రీధర్, బట్టు చంద్రశేఖర్, గంగాధర రవి, పబ్బతి వెంకటరెడ్డి, వొడ్నాల లక్ష్మణ్, గుంటకు రవీందర్, గాలిపెల్లి కిరణ్, బైరి ప్రభాకర్ రెడ్డిలు నియమితులయ్యారు. ఈ సంధర్బంగా మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ నూతన కార్యవర్గం సమన్వయంతో పనిచేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు

ప్రజాపక్షం /మల్లాపూర్ : ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘించడం ద్వారా జరిగే ప్రమాదాలు జీవితాలను చిన్నాభిన్నం చేస్తాయని ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలని ఎస్సై అనిల్ అన్నారు.ఈమేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఆరైవ్ ఆ లైవ్ కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు పాటించాలని , సీట్ బెల్ట్ హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలని, నిబంధనలు ఉల్లంగించిన ద్వారా జరిగే ప్రమాదాలు ఊహించలేమని, డ్రింక్ అండ్ డ్రైవ్, మైనర్ల డ్రైవింగ్ను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించరాదని సూచించారు. వాహనా చోదకులు సురక్షితంగా ఇంటికి చేరుకోవడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.కార్యక్రమాల్లో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులున్నారు.

# మరుగుదొడ్లు శుభ్రం చేసి అందరికీ ఆదర్శంగా..



ప్రజాపక్షం/మల్లాపూర్:మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో చెత్తాచెదారంతో నిండి ఉన్న మరుగుదొడ్లను సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి,శుభ్రం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. ప్రతి సోమవారం వందలాది సంఖ్యలో వారసంతకు వచ్చేవారు పడుతున్న ఇబ్బందులను తెలపడంతో మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి స్వచ్ఛందంగా మరుగుదొడ్లను శుభ్రం పరిచారు. ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్ల శుభ్రం చేసి ఉపయోగంలోకి తీసుకురావడం సంతోషమని వెంకట్ రెడ్డిని పలువురు అభినందించి,మరిన్ని సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు.

# టిబి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం : టిబి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ఎల్.వనజ ఆధ్వర్యంలో నిర్వహించిన టిబి నిర్ధారణ క్యాంపులో పాల్గొని మాట్లాడారు. క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. ఈ క్యాంప్లో డిజిటల్ మొబైల్ ఎక్స్రే యంత్రంతో 78 మందికి పరీక్షలు నిర్వహించారు. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉన్న వారికి తేమడ, ఎక్స్రే పరీక్షలు చేసినట్లు డాక్టర్ ఎల్. వనజ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బద్దం గోపి, ఉప సర్పంచ్ నాంపల్లి రమేష్తో, సిహెచ్ఓ విజయభాస్కర్, నర్సింగ్ ఆఫీసర్ రాజేందర్, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్, ఎస్ టి ఎస్. ఆంజనేయులు, రేడియోగ్రాఫర్ వికాస్, డిపిఎం. హరీష్ పాల్గొన్నారు. వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ బి. ఎస్ లత



ప్రజాపక్షం/రాయికల్ : భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా అదనపు =రెవెన్యూ) కలెక్టర్ బిఎస్ లత అన్నారు.బుధవారం రాయికల్ మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ భారతికి సంబంధించిన పెండింగ్ అంశాలు, ఓటరు జాబితా సవరణ మరియు సాధాబైనామ కు సంబంధించిన అంశాలపై చర్చించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు. జనగణన2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన విధులు అధికారులు, సిబ్బంది సమన్వయంతో సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. జనగణనకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా మొదటి విడత ఇండ్ల గణన ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు.క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించాలని చెప్పారు. నివేదికలను సమయానికి సమర్పించాలన్నారు.ఈ సమావేశంలో రాయికల్ తహసీల్దార్నాగార్జున,రెవెన్యూసిబ్బంది,పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

స్టేషన్ ఫైర్ ఆఫీసర్ శ్రీకాంత్

ప్రజాపక్షం/ధర్మపురి : వేసవిలో అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని దీనిపై అందరూ అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా ధర్మపురి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సి హెచ్ శ్రీకాంత్ తెలిపారు.జాతీయ అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా డిఎఫ్ఓ సైదులు ఆదేశాల మేరకు బుధవారం ఆర్టీసీ బస్ స్టేషన్ లో ఆర్టీసీ సిబ్బంది,ప్రయాణికులకు కరపత్రాలను పంపిణీ చేసి అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఫ్ ఓ శ్రీకాంత్ మాట్లాడుతూ ఒక చిన్న నిప్పురవ్వను నిర్లక్ష్యం చేసినా అది ఘోరమైన ప్రమాదంగా మారవచ్చని అన్నారు.తద్వారా ప్రాణనష్టం,భారీ ఆస్తి నష్టం కలిగించవచ్చని అంతేకాకుండా దేశ సంపద ధ్వంసం కావచ్చని అన్నారు. అందుకే అగ్ని విషయంలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉండటం పనికిరాదని అన్నారు.అగ్ని ప్రమాద సమయంలోనే కాకుండా వరదలు సంభవించిన సమయంలో రోడ్డు ప్రమాదాలు, రైలు ప్రమాదాలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూడా తమ అగ్నిమాపక శాఖ ప్రజలకు సేవలందిస్తుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో తమ అగ్నిమాపక సిబ్బంది 24 గంటలు ప్రజలకు సేవలు అందించేందుకు సన్నద్ధంగా ఉంటుందన్నారు.ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో ప్రాణనష్టం జరగకుండా కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఎక్కడ ఏ సమయంలో అగ్నిప్రమాదం జరిగినా వెంటనే తమకు సమాచారం అందించాల్సిందిగా ఆయన ప్రజలకు సూచించారు. స్కూల్స్, షాపింగ్ మాల్స్ ,హాస్పిటల్ వంటి ప్రాంతాల్లో ఆర్సీసీ లేదా కాంక్రీట్ శ్లాబులు మాత్రమే పైకప్పుగా వాడాలన్నారు. తద్వారా ప్రమాదాల నివారణ సాధ్యమన్నారు. అవసరమైన ప్రదేశాలలో ఫైర్ అలారం ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఫైర్ స్టేషన్ ఆఫీసర్ శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎఫ్ లక్ష్మీ నారాయణ,ఎస్ఎఫ్ఎఫ్ ప్రశాంత్,ఎఫ్ఎమ్డి శ్రీపాల్, సిబ్బంది రాకేష్, శ్రీనివాస్, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలి

జగిత్యాల రూరల్ సిఐ సుధాకర్

ప్రజాపక్షం/రాయికల్ : రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని జగిత్యాల జిల్లా రూరల్ సీఐ సుధాకర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుధవారం అల్లీపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు,తల్లిదండ్రులకు,యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల రూరల్ సీఐ సదాకర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయస్సు నుండే ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. 'అతి వేగం ప్రమాదకరం' అని గుర్తిస్తూ, ప్రతి ఒక్కరూ సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవడమే లక్ష్యంగా ఉండాలని తెలిపారు.అనంతరం మండల విద్యాధికారి రాఘవులు మాట్లాడుతూ.. విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను తమ తల్లిదండ్రులకు, ఇరుగుపొరుగు వారికి వివరించి సామాజిక బాధ్యతను చాటాలని పిలుపునిచ్చారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్ మాట్లాడుతూ.. విద్యార్థులలో క్రమశిక్షణతో పాటు సామాజిక స్పృహ కల్పించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమం విజయవంతం చేసినందుకు అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాయికల్ ఎస్సై సుధీర్ రావు, గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ వినయ్, గ్రామ వార్డు మెంబర్లు పాఠశాల ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాకతీయ స్మార్ట్ కిడ్స్లో కిండర్ గార్డెన్ గ్రాడ్యుయేషన్ వేడుకలు



ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:నగరంలోని కట్టరాంపూర్ లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్, కిండర్ గార్డెన్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు బుధవారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ నలువాల పుష్పలత రవీందర్, కార్పొరేట్ కోదారి ఏసిపి చంద్ర, కార్పొరేటర్ తోట అనిల్, రిషి స్కూల్స్ చైర్మన్ కామారపు చెన్నప్పలు హాజరయ్యారు. అతిథులు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ చిన్నారులకు నాణ్యమైన విద్య అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. పాఠశాల కరెస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ చిన్నారుల విద్యా ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి అన్నారు. ప్రిన్సిపల్ అర్చన విద్యార్థులను అభినందిస్తూ వారి భవిష్యత్తు విజయాలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండె సంబంధిత వ్యాధులకు మెడికవర్ హాస్పిటల్స్ ప్రత్యేక వైద్యసేవలు

ప్రజాపక్షం/మెట్పల్లి : మెడికవర్ హాస్పిటల్స్ హై టెక్ సిటీ ఆధ్వర్యంలో మెట్ పల్లిలోని తిరుమల నర్సింగ్ హోమ్లో బుధవారం ఉదయం 10 గంటల నుండి మ ధ్యాహ్నం 4 గంటల వరకు గుండె సంబంధిత వ్యాధు లపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక హృదయ పరీక్షల శి బిరం నిర్వహించబడింది.ఈ శిబిరంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డా. నితిన్ అన్నార పు పాల్గొని ప్రజలకు గుండె ఆరోగ్యంపై ప్రత్యేక వైద్య స లహాలు అందించనున్నారు.

**శిబిరంలో అందించే సేవలు** :గుండె సంబంధిత సమ స్యలపై నిపుణుల వైద్య సలహాలు రక్తపోటు,షుగర్ పరీక్షలు,ఈసీజీ పరీక్ష,గుండె వ్యాధుల ప్రమాద సూచనల అంచనా ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహనగుండె సంబంధిత సమస్య లు ఉన్నవారు లేదా గుండె ఆరోగ్యంపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలనుకునే వారు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నట్లు ని ర్వాహకులు సూచించారు.

# ఖుతుబొద్దీన్ పాషా, అజీమ్ కుటుంబాలకు టిపిసిసి డెలిగేట్ సుజిత్ రావు పరామర్శ

ప్రజాపక్షం / మెట్పల్లి :కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబొద్దీన్ పాషా, మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్ల తల్లి మృతి పట్ల టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు గాఢ సంతాపం వ్యక్తం చేశారు.వారి తల్లి ఐదు రోజుల క్రితం మరణించగా, సుజిత్ రావు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని,ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి,వెంకటగిరి,కల్లెడ గంగాధర్, సావుడాల సంజీవ్,బైండ్ల శ్రీకాంత్,సమీర్ సర్కార్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలి

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్: విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని జగిత్యాల టౌన్ ఎస్ఐ సుప్రియ, ఎంవీఐ ప్రమీల పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని జ్యోతి హై స్కూల్ లో బుధవారం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును నిర్వహించారు. టౌన్ ఎస్ఐ సుప్రియ ,ఎంవీఐ ప్రమీల,ఐఆర్డీఏ అనిల్ కుమార్ లు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వాహనాలు నడిపే వారు తప్పనిసరిగాహెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్ తదితర నిబంధనలను పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు,శ్రీధర్ రావు,మౌనిక రావు, అజిత,తదితరులు ఉన్నారు.

# పోషణ మహోత్సవాల వేడుకలు



ప్రజాపక్షం/బీర్పూర్: జగిత్యాల జిల్లా బీరు పూర్ మండలంలోని చిత్రవేణి గూడెం లో సూపర్వైజర్ శైలజ అధ్యక్షతన గురువారం పోషణ మహోత్సవాల వేడుకలు బీర్పూర్ మండల్ లోని చిత్రవేణిగూడెం అంగన్వాడి సెంటర్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ చిట్టీ చిన్నారులకు అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు.అనంతరం ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ శైలజ మాట్లాడుతూ తల్లి పిల్లలకి వ్యక్తిగత పరిశుభ్రత, మరియు పరిసరాల పరిశుభ్రత లపై అనుబంధ పోషకాహారము తల్లిపాల విశిష్టత అంగన్వాడీ ద్వారా అందిస్తున్న సేవలను గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరు కూడా అంగన్వాడి సేవలను వినియోగించుకొని అని అవగాహనా కల్పించారు.పిల్లల యొక్క ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచుకొని దేశ భవిష్యత్తు కి వీరే పునాది కావున ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రానికి పిల్లలను పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిక్రం మారుతి ఉపసర్పంచ్ కుడిమేత గంగారాం వార్డు సభ్యులు గ్రామపంచాయతీ సెక్రటరీ లెవెన్ కుమార్,అంగన్వాడీ టీచర్లు అత్రం సితా హస్మక్క, అశావర్కర్ సంగీత, ప్రైమరి స్కూల్ హెచ్ ఎం ప్రకాష్,గ్రామా ప్రజలు, ఆయాలు తల్లులు, పిల్లలు ,తదితరులు పాల్గొన్నారు.


# జాతీయ బిసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు

వేణుగోపాల్ యాదవ్



ప్రజాపక్షం/మావల: ఆదిలాబాద్ జిల్లాకు చెందిన వేణుగోపాల్ యాదవ్‌ను జాతీయ బిసి సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించారు. బుధవారం హైదరాబాద్‌లో జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో బీసీల బలోపేతానికి, వారి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. బిసిల సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు పోరాటాలు, ఉద్యమ కార్యక్రమాలు చేపడతానని వెల్లడించారు.

# అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ



ప్రజాపక్షం/తలమడుగు: తలమడుగు మండలం దేవాపూర్ గ్రామంలో మురికి కాలువలు పూడిపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ ప్రధాన రహదారి, బస్టాండ్ సమీపంలోని మురికి కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోవడం, పిచ్చి మొక్కలు పెరగడంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. కాలువలు సరిగ్గా ప్రవహించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని, దోమల బెడద పెరిగి అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి, పూడిక తీత పనులు చేపట్టాలని కోరుతున్నారు. కాలువల్లోని పిచ్చి మొక్కలను, వ్యర్థాలను తొలగించి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని గ్రామస్తులు డిమాండ్ చే శారు.

# నూతన అదనపు కలెక్టర్‌ను కలిసిన కజ్జర్ల సర్పంచ్



ప్రజాపక్షం/తలమడుగు: ఆదిలాబాద్ జిల్లా నూతన అదనపు రెవెన్యూ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాయిసిడం చిత్రును బుధవారం కజ్జర్ల గ్రామ సర్పంచ్ ఎల్మా నారాయణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ..కజ్జర్ల గ్రామంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కజ్జర్ల గ్రామస్థులు పూర్ణ చందర్, పలువురు పాల్గొన్నారు.

# పసుపు కొనుగోళ్లపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం

## బహిరంగ వేలాన్ని వెంటనే నిలిపివేయాలి

ప్రజాపక్షం/భీమ్‌గల్ : పసుపు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ మార్కెట్ యార్డులో ఈనామ్ విధానంతో కాకుండా బహిరంగ వేలం ద్వారా పసుపు కొనుగోళ్లు జరగడంతో రైతులు మద్దతు ధర పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు నిజామాబాద్ గంజ్‌లో ధర్నా నిర్వహించి తమ ఆగ్రహం వ్యక్తం చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పసుపు రైతులు పంట అమ్ముకోవటంలో పడుతున్న ఇబ్బందులను తొలగించడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. మార్కెట్ యార్డుకు భారీగా పసుపు పంట వచ్చినప్పటికీ ముందస్తు ప్రణాళిక లేకపోవటంతో కొనుగోళ్లు సక్రమంగా జరగడం లేదన్నారు. దీంతో రైతులు తమ పంట అమ్ముకోవడానికి మూడు నాలుగు రోజుల పాటు మార్కెట్ యార్డులో వేచి ఉండాల్సి వస్తోందన్నారు. ఇక్కడ బీజేపీ ఎంపీగా అరవింద్, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ ఉండి కూడా లాభం లేకుండా పోయింది. పసుపు రైతులకు ఇబ్బందులు తప్పటం లేదు. ఇటీవల ఎంపీ అరవింద్ 'ఈనామ్ 1.50' కింద కొనుగోళ్లు ప్రారంభిస్తామని ప్రకటించినప్పటికీ కార్యరూపం దాల్చలేదని సాంకేతిక సమస్యలున్నాయని చెప్పి కొనుగోళ్లు నిలిపివేసి బహిరంగ వేలం నిర్వహించటం అన్యాయమన్నారు. మార్కెట్ యార్డుకు పసుపు తీసుకువచ్చిన రైతులు రోజుల తరబడి సరైన ధర కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. దళారులు సిండికేట్‌గా మారి రైతులను దోపిడీ చేసే పరిస్థితిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని బహిరంగ వేలం నిలిపివేయాలని ఈనామ్ విధానంలోనే కొనుగోళ్లు చేపట్టాలని, ఆన్‌లైన్ విధానంలో సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. రైతులకు మద్దతు ధర కల్పించి పసుపు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పోరాటం చేస్తున్న పసుపు ఐతులకు బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలుపుతుందని, రైతుల పక్షాన ఎల్లప్పుడూ నిలబడతామని, సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

# సుప్రీంకోర్టు తీర్పుతో దళిత క్రైస్తవులకు అన్యాయం




ప్రజాపక్షం/ఆర్మూర్: దళితులు క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీలుగా వర్తించరని సుప్రీంకోర్టు తీర్పు చెప్పటం చెప్పటం దళితులకు అన్యాయం చేయడమేనని క్రైస్తవ హక్కుల రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అశోక్, క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మాణిక్యాల శ్రీనివాస్ చెప్పారు. ఆర్మూర్ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళితులు క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు చేయటంపై సుప్రీం కోర్టు పునః సమీక్షించాలని కోరారు. మతం వేరు కులం వేరి ఈ రెండింటిని వేర్వేరుగా చూడాలన్నారు. క్రైస్తవ మతంలోకి మారితే దళితులకు ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టడం వర్తించదని సుప్రీంకోర్టు తీర్పు నివ్వటంతో అణగారిన దళితులకు అన్యాయం జరిగినట్లైన్నారు. హిందువులలోని ఇతర కులస్తులు క్రైస్తవ మతంలోకి మారిన బీసీలుగానే పరిగణలోకి తీసుకుంటారని చెప్పారు. దళితులు మతం మారితేనే ఎస్సీ హోదా పోతుందా అని వారు ప్రశ్నించారు. సుప్రీం కోర్టు తీర్పు మత స్వేచ్ఛను, ప్రాథమిక హక్కులను కాలరాస్తుందని ప్రశ్నించారు. దళితులు కాకుండా ఇతరులు క్రైస్తవులుగా మారితే రిజర్వేషన్లు వర్తిస్తున్నాయని చెప్పారు. మతం, కులాలు వేరు కాబట్టి దళిత క్రైస్తవులకు ఎస్సీ చట్టాలను వర్తింపజేయాలన్నారు. సుప్రీంకోర్టు దళిత క్రైస్తవులకు ఇచ్చిన తీర్పును తొలగించాలని ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి దేవరాం, ప్రజాస్వామ్య పరిరక్షణ కమిటీ మండల చైర్మన్ మూగ ప్రభాకర్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లను తొలగిస్తామనడం సమంజసం కాదన్నారు. అగ్రవర్ణాలకు సైతం రిజర్వేషన్లు అమలు చేస్తూ అణగారిన వారిని రిజర్వేషన్లు తొలగిస్తే సమిష్టిగా ఉద్యమిస్తామన్నారు. దళిత క్రైస్తవులపై ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం పునఃసమీక్షించాలని కోరారు. సమావేశంలో ఆర్మూర్ క్రైస్తవ అసోసియేషన్ మండల అధ్యక్షులు రమేష్, పాస్టర్లు రాజ్‌పాల్ దినకర్, ప్రకాష్, ఆగస్టిన్ పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో మహాత్మా జ్యోతి బా పూలే కళాశాల విద్యార్థుల ప్రభంజనం



ప్రజాపక్షం/మాక్లూర్: నిజామాబాద్ అర్బన్‌లోని దాస్‌నగర్‌లో గలమహాత్మా జ్యోతి బా పూలే బిసి కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులు ఇటీవల విడుదలైన ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ విద్యార్థినిలు 15 రాష్ట్రస్థాయి ర్యాంకులతో తమ ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా నిజామాబాద్ కలెక్టరేట్‌లో విద్యార్థినిలను సొసైటీ జిల్లా కార్యదర్శి సత్యనాథ్‌రెడ్డి ఘనంగా సన్మానించి అభినందించారు. ఇంటర్ బైపిసి విద్యార్థులు రుచిత 440 మార్కులకు గాను 338 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించారు. శెట్టి తేజ, సరిత రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించారు. జష్మిత 5వ ర్యాంకు, వినీల, మీనాక్షి 6వ ర్యాంకులు సాధించారు. ఎం.శరణ్య, చైతన్య 7వ ర్యాంకు, ఎస్.వైష్ణవి 8వ ర్యాంకు, ఎస్.కె.మున్ని, ఆర్.పావని 9వ ర్యాంకులు సాధించారు. అలాగే మేడశ్రీ, రక్షిత 10వ ర్యాంకు సాధించారు. ఎంపిసిలో మహేశ్వరి 6వ ర్యాంకు, డి.శృతిక 9వ ర్యాంకు సాధించారు. మొత్తంగా 92.72 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి విజయబావుటా ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలను కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలి




ప్రజాపక్షం/బోధన్: విద్యార్థులు కేరీర్ గైడెన్స్ ద్వారా తమ లక్ష్యాలను చేరుకోవాలని, విద్య ద్వారానే ఏదైనా సాధించవచ్చునని నిజామాబాద్ సీపీ సాయి చైతన్య తెలిపారు. బుధవారం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఉషోదయ డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు వార్షికోత్సవం రమాకాంత్ పంక్షన్ హాల్‌లో విద్యార్థులు కేరింతలు, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ సిపి సాయి చైతన్య, బోధన్ ఏసిపి శ్రీనివాస్, తెలంగాణ యూనివర్సిటీ ప్రొఫెసర్ పాల్గొని, విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు అందించి, వారు మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే క్రమశిక్షణ ఉండాలని, విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని, ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆకాంక్షించారు.

# సర్పంచ్‌లకు అవగాహన సదస్సు



ప్రజాపక్షం/నిజాంసాగర్: మహ్మద్‌నగర్ మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన సర్పంచులు, ఉపసర్పంచులకు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా మోటార్ వాహన సహాయక అధికారులు కె.ఉదయ్‌కుమార్, కె.మధుకర్‌లు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే సమయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని, వాహన ప్రమాదం కేవలం మన కుటుంబాల్లోనే కాకుండా మనకు ఎదురుగా వచ్చిన వాహనదారుల కుటుంబాల్లో సైతం విషాదాన్ని నింపుతుందన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెట్, కార్లు నడిపేవారు సీటు బెల్టు తప్పక ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సిసిల యూనియన్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాపక్షం/మోర్తాడ్: నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ఐకెపి కార్యాలయంలో పని చేస్తున్న తడకల శ్రీనివాస్ బుధవారం జిల్లా 'సిసిల యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికలలో నిజామాబాద్ జిల్లా సెర్ప్ ఐకెపి జిల్లా సీసీల యూనియన్ అధ్యక్షుడిగా మోర్తాడ్ మండల సీసీ తడకల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో అన్నీ మండలాల సిసిలు పాల్గొన్నారు. బుధవారం జిల్లా ఎల్ 1, ఎల్ 2, ఉద్యోగుల అధ్యక్షుడిగా ఎన్నికైన మోర్తాడ్ సీసీ తడకల శ్రీనివాస్‌కు తోటి ఉద్యోగుల శుభాకాంక్షలు తెలుపుతూ మునుముందు రాబోయే కాలంలో కూడా ఇంకా ఎన్నో ఉన్నత పదవులు చేపట్టాలని తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీసుల దాడి అరెస్ట్

ప్రజాపక్షం/భీమ్‌గల్ : మండలంలోని బాపూజీనగర్ కాలనీలో వ్యభిచారం నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి నిర్వహించగా నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలను గుర్తించామన్నారు. విచారణలో చందు, కమలేష్ అద్దె ఇంటిని తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తూ ఇతరులను ఆకర్షించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వెల్లడైంది. కాగా వికాస్ ఒక మైనర్ బాలుడు సంఘటన స్థలానికి కస్టమర్లుగా వచ్చినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా రూ.2450, నాలుగు మొబైల్‌ఫోన్లు, రెండు కండోమ్ ప్యాకెట్లు, మద్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. సంబంధిత చట్టాలపై కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించి దర్యాప్తు చేస్తున్నామన్నారు. రక్షించబడిన మహిళలను సురక్షితంగా తరలించి వారికి కౌన్సిలింగ్ అవసరమైన సాయం అందిస్తామన్నారు.

# ప్రజాపాలనపై మండల స్థాయి అధికారులతో సమావేశం



ప్రజాపక్షం/బోధన్: ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం గురువారం నిర్వహించనుండగా ఈ సన్నాహక ఏర్పాట్లపై మండల స్థాయి అధికారులతో సబ్ కలెక్టర్ వికాస్ మహతో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ఈ సమావేశంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మీ, గృహజ్యోతి, సన్న రకం, చేయూత పింఛన్లు, కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, ఇందిరా మహిళా శక్తి, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డులు తదితర అంశాలపై చర్చించామన్నారు. కోటగిరి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, ఎన్‌ఎస్‌ఓ సమావేశమై కింది అంశాలపై చర్చించారు. సీఎంఎంఎస్ పోర్టల్ లో హెచ్‌ఎల్‌బి సృష్టి విధానం, సీఎంఎంఎస్ పోర్టల్‌లో మ్యాపింగ్, డీమార్కేషన్ అందించారు. ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎడపల్లిలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/ఎడపలి :** ఆపద సమయంలో పేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయుడు పేర్కొన్నారు. బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయుడు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండేళ్ల కాలంలో ఇప్పటి వరకు 8సార్లు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యంగా బోధన్ నియోజకవర్గంలో ప్రభుత్వ ముఖ్య సలహాదారులు, ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిరంతరం ప్రజల ఆరోగ్య సమస్యలపై స్పందిస్తూ వారికి ఆర్థికంగా అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఎడపల్లి మండలంలో 53మంది లబ్ధిదారులు వివిధ వ్యాధుల బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందగా సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక సాయం అందిస్తూ, వారి కుటుంబాల్లో ఒక అన్నగా, నేస్తంగా నిలుస్తున్నారన్నారు. పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎడపల్లి మండల ప్రజల తరపున నాయకులు కృతజ్ఞతలు తెలియచేశారు. రాబోయే రాజుల్లో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు దావూర్ రత్నాకర్ రెడ్డి, ఎడపల్లి ఉప సర్పంచ్ మచ్చూరి గంగాధర్, బోధన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్, మండల కిసాన్ ఖేత్ అధ్యక్షుడు ఎక్కులూరి శివరాం ప్రసాద్, నాయకులు నవీన్, మైదం ప్రతాప్ రెడ్డి, వార్డ్ సభ్యులు సాయిరెడ్డి, స్వామిగౌడ్, పురం శేఖర్, జహీర్ ఖాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అధికారులు

### రోడ్డు భద్రతపై అవగాహన



**ప్రజాపక్షం/బాల్కొండ :** మండల కేంద్రంలో అరైవ్ అలైవ్‌లో భాగంగా పిల్లలు రోడ్డు దాటేటప్పుడు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు తల్లిదండ్రులతో కలిసి ప్రయాణించేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు, తల్లిదండ్రులకు హెల్మెట్, సీట్ బెల్టు గురించి అవగాహన కల్పించామన్నారు. మండల కేంద్రంలోని శివాజీ చౌరస్తా వద్ద మానవహారం చేశామన్నారు. విద్యార్థులు, పోలీసు లు, ప్రజలు పాల్గొని రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేశామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరం



**ప్రజాపక్షం/ముప్కాల్ :** మండలంలోని వేంపల్లి గ్రామంలో బుధవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి 50 మందికి పరీక్షలు చేసి మందులు అందజేశామని క్లబ్ సభ్యులు చాకు లింగం తెలిపారు. అలాగే కంటి చూపు లోపంతో ఉన్న వారిని గుర్తించి ఆపరేషన్లు, కంటి అద్దాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేష్ యాదవ్, నాగంపేట్ సర్పంచ్ దాసరి గంగాధర్, సభ్యులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి ఒకరి అరెస్ట్



**ప్రజాపక్షం/బాల్కొండ :** డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ముగ్గురిని కౌన్సిలింగ్ చేయగా కోర్టు ఎదుట హాజరుపర్చినట్లు ఎస్సై శైలేందర్ తెలిపారు. వీరిలో సుర్బిర్యాల్‌కు చెందిన శ్రీనివాస్‌కు ఆర్మూర్ జెఎఫ్‌సిఎం మెజిస్ట్రేట్ ఎన్ సరళరాణి నాలుగు రోజుల సాధారణ జైలు శిక్ష విధించారని మరో ఇద్దరికి 10 వేల జరిమానా విధించారని ఎస్సై వివరించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ప్రజాపక్షం/ముప్కాల్ :** మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన కైర శ్రీనివాస్‌గౌడ్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ చికిత్స చేసుకోవటంతో రూ.60 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును సర్పంచ్ బర్కుంట నిశాంత్ చేతుల మీదుగా బుధవారం అందజేశామన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉట్నూర్ సురేష్‌గౌడ్, సభ్యులు తరుణ్, శేఖర్, నర్సారెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

## స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** ప్రతి ఒక్కరు స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ అన్నారు. బుధవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా రవాణా శాఖ, పోలీస్ వారి ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నేతన్న చౌరస్తా వద్ద వాహనదారులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి మాట్లాడుతూ రోడ్డు పై ప్రయాణం చేసే సమయాల్లో చిన్న చిన్న తప్పిదాల వల్ల మనతో పాటు ఎదుటివారి కుటుంబాలు ఇబ్బంది పడతాయని తెలిపారు. ట్రాఫిక్ నింబంధనలు అందరి రక్షణ కోసమే అని, ట్రాఫిక్ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యం చేరాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, స్వీయ రక్షణార్థం హెల్మెట్ తప్పక ధరించాలని,వాహనాలు నడిపే సమయాల్లో మొబైల్ ఫోన్ వాడ వద్దని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రమాదం జరిగిన తొలి గంటను "గోల్డెన్ అవర్"గా పరిగణిస్తారని ఈ సమయంలో బాధితులకు సమయానికి వైద్య సహాయం అందితే అనేక ప్రాణాలు రక్షించవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వస్తున్నామని ప్రజలు వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ రవాణా శాఖ, పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రాణాలు అమూల్యమైనవని, ప్రమాదాల నివారణను సామాజిక బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఎవరికివారు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలు జరగవని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఎ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, డిఎస్పి నాగేంద్ర చారి,ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి పృథ్వీ రాజ్ వర్మ, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

## చింతచెట్టు పైనుండి జారిపడి యువకుడికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలో ఒక గర్భశోక సంఘటన చోటుచేసుకుంది. ముత్తారం గ్రామానికి చెందిన కలవేన శంకరమ్మభూమయ్య కుమారుడు కలవేన కిరణ్(34) అనే యువకుడు చింతచెట్టు ఎక్కి చింతకాయలు రాలుస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో కిరణ్ రెండు చేతులు, ఒక కాలు విరిగిపోయి శరీరానికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన స్థానికులు, కిరణ్‌ను చికిత్స నిమిత్తం కరీంనగర్ ప్రైవేట్ హాస్పిటల్ కేపిఆర్ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం వైద్యులు అతనికి శస్త్రచికిత్సలు అవసరమని, కోలుకోవడానికి సుదీర్ఘ సమయం పడుతుందని పేర్కొన్నారు.

**బాధితుడు ఆర్థిక సాయం కోసం వేడుకోలు :** కిరణ్ నిరుపేద కుటుంబానికి చెందినవాడు,చేతికొచ్చిన కొడుకు ఇలా ఆస్పత్రిలో రెండు చేతులు, ఒక కాలు విరిగిపోయి మంచాన పడటంతో బాధితుడి తల్లిదండ్రులు శంకరమ్మ భూమయ్య, భార్య సంధ్య ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఆసుపత్రి ఖర్చులు భరించే శక్తి లేక కిరణ్ కుటుంబ సభ్యులు దాతల వైపు, ప్రభుత్వం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు.

**సహాయం చేయదలచిన వారు :**
నిరుపేద కుటుంబానికి చెందిన కలవేన కిరణ్, వైద్యానికి ఆర్థిక సహాయాన్ని నాయకుల,అధికారులుఉదార స్వభావం గల దాతలు,స్వచ్ఛంద సంస్థలు స్పందించి కలవేన కిరణ్ ఫోన్ నెంబర్ 8790792809 గూగుల్ పే, ఫోన్ పే తమకు తోచినంత ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధితుడి భార్య సంధ్య, బాధితుడి తల్లిదండ్రులు శంకరమ్మ భూమయ్య,కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## ఎండ తీవ్రత నేపథ్యంలో సెంటినరీ కాలనీ మార్కెట్‌లో మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం/రామగిరి :** సింగరేణి సెంటినరీ కాలనీ అంగడిలో వర్తకులు ప్రజలకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం కలిగించేందుకు సత్యసాయి భజన మండలి, కల్వచెర్ల ఆధ్వర్యంలో నూక రమేష్ నాయకత్వంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో సత్యసాయి సేవాదళ్ లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని ప్రజలకు మజ్జిగను పంపిణీ చేశారు.అలాగే ఎండకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఎక్కువగా నీరు తాగడం, మజ్జిగ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవడం, అవసరం లేకపోతే మధ్యాహ్న సమయంలో ఎండలో బయటకు వెళ్లకపోవడం,తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం వంటి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ జిల్లా సేవాదళ్ కోఆర్డినేటర్ హన్మంతరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల మారుతి యాదవ్,శరణ్య యాదవ్, సత్యసాయి ఆధ్యాత్మిక సమన్వయకర్త రాజేశం, భాస్కర్, గరిగంటి రాజయ్య, మారుతి,లక్ష్మీ నారాయణ,వాణి, రాజలక్ష్మి, శరణ్య, ఉమ, బండి సత్యనారాయణ పాల్గొన్నారు.

## నిధుల దుర్వినియోగంపై సర్పంచ్‌లు, కార్యదర్శులకు అవగాహన

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగంపై సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ గోవర్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకే నిధులు ఖర్చు చేయాలని సూచించారు. నిర్దేశిత నిధులను కేవలం తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులకు మాత్రమే వెచ్చించాలని, సాధారణ నిధ/లను పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో అదనపు గదులు వంటి శాశ్వత నిర్మాణాలకు ఉపయోగించాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రాధాన్యతనివ్వాలని కోరారు. పనుల్లో పారదర్శకత పాటిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అరుణరాణి, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు ఎడపల్లిలో ప్రజాపాలన మండల స్థాయి సమావేశం

**ప్రజాపక్షం/ఎడపల్లి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన గ్రామ సభల నిర్వహణపై నేడు ఎడపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నేడు ఉదయం 9గంటలకు మండల స్థాయి ఉన్నతాధికారులు సమావేశం జరగనుంది. ఈ మేరకు మండల పరిషత్ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని మండల పరిషత్ అధికారి మన్మోహన్ శాస్త్రి సూచించారు. సభల నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లు, అధికారుల బాధ్యతలపై దిశానిర్దేశం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమయ పాలన పాటిస్తూ, ఎడపల్లి మండలంలోని అధికారులు, సర్పంచ్‌లు అందరూ ఈసమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపిఒ మన్మోహన్ శాస్త్రి కోరారు.

## జోరందుకున్న వరి పొలాల కోతలు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో వరి పంటలు కోతదశకు రావడంతో, రైతులు హార్వెస్టర్ల సాయంతో కోతలు కోయిస్తున్నారు. ఎండలు తీవ్రమవుతుండటం తో గింజ రాలకుండా ఉండేందుకు రైతులు ఉదయమే కోతలు ప్రారంభిస్తున్నారు. కూలీల కొరత కారణంగా ఎక్కువ శాతం మంది రైతులు యంత్రాల (హార్వెస్టర్ల) పైనే ఆధారపడుతున్నారు. దీనివల్ల సమయం ఆదా కావడంతో పాటు పంటను త్వరగా కల్లాలకు చేర్చే అవకాశం కలుగుతోంది. కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం మండలంలో అక్కడక్కడా ధాన్య ం కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించింది. కోసిన ధాన్యాన్ని ఆరబెట్టి,ప్రభుత్వం సూచించిన తేమ శాతం (17%) వచ్చేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని అధికారులు సూచిస్తున్నారు.

## నేడు ప్రజా పాలన -ప్రగతి నివేదిక మండల స్థాయి సమావేశం

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా గొల్లపల్లి మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ రవీందర్ రావు తెలిపారు. ఈ సమావేశం ఈనెల 16 (నేడు)గురువారం ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని ముస్కు శ్యామ్ సుందర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేయనైనది. సమావేశంలో ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు సంక్షేమ కార్యక్రమాలు గురించి చర్చించనున్నారు. సంబంధిత శాఖల అధికారులు ,ప్రజా ప్రతినిధులు ,సర్పంచ్లు ,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు హాజరుకావాలని కోరారు.

# తుంగూర్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం



ప్రజా పక్షం/బీర్‌పూర్ : జగిత్యాల జిల్లా బీర్గ్ పూర్ మండలంల్లోని తుంగూర్ గ్రామంలో బుధవారం హిందూ సమ్మేళనం కన్నుల పండుగ గా జరిగింది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్)ఆధ్వర్యంలో స్థానిక ఆర్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం హిందూ సమాజం యొక్క ఐక్యతను, సంస్కృతిని చాటిచెప్పేలా సాగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులు, హిందూ బంధువులతో ప్రాంగణమంతా కాషాయమయమై ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.సంస్కృతే మన జీవన నాడి: డాక్టర్ శ్రీ శిల్పా దీదీ ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ శ్రీ శిల్పా దీదీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందూ ధర్మం కేవలం ఒక మతం కాదని, అది ఒక ఉన్నతమైన జీవన విధానమని పేర్కొన్నారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచానికే మార్గదర్శకాలని, ఆధ్యాత్మికత ద్వారానే మానసిక ప్రశాంతత, సామాజిక ఐక్యత సాధ్యమని ఆమె పిలుపునిచ్చారు.జాతి ఐక్యతతోనే దేశాభివృద్ధి అఖిల భారత హిందూ జాగరణ మంచ్ సంఘటన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సదహా ఫౌండేషన్ : పెదబల్లి దేవేందర్ ప్రధాన వక్తగా విచ్చేసి తన ధార్మిక ప్రసంగంతో అందరినీ ఉత్తేజపరిచారు. దేశం అభివృద్ధి పథంలో పయనవించలంటే హిందువులందరూ కులమతాలకు అతీతంగా ఏకతాటిపైకి రావాలి. హిందూ సమాజం ఎంత పటిష్టంగా ఉంటే దేశం అంత సురక్షితంగా ఉంటుంది అని ఆయన స్పష్టం చేశారు. హనుమాన్ చాలీసా పారాయణం వల్ల వ్యక్తిలో ధైర్యం, క్రమశిక్షణ వంటి ఎనిమిది ఉన్నత గుణాలు పెంపొందుతాయని ఆయన వివరించారు.మండలంలోని గ్రామ గ్రామం నుండి హిందూ బంధువులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ సంఘీభావాన్ని ప్రకటించారు.రానున్న రోజుల్లో ప్రపంచమంతా హిందుత్వం వైపు, భారతీయ ధర్మం వైపు చూస్తుందని వక్తలు ధీమా వ్యక్తం చేశారు.ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తల పకడ్బందీ ఏర్పాట్లు, ప్రజల భాగస్వామ్యంతో తుంగూర్ హిందూ సమ్మేళనం చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతమైంది.చివరగా, ఐక్యమత్యమే మహాబలమని, హిందూ సమాజం యొక్క శక్తిని చాటిచెప్పే ఇలాంటి సమ్మేళనాలు గ్రామీణ స్థాయిలో మరింత చైతన్యాన్ని నింపుతాయని నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీరు పూర్ ఉప మండల గ్రామాల్లోని సర్పంచ్ లు,ఉపసర్పంచ్ లు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం



ప్రజాపక్షం/కోరుట్ల : పోషణ్ పక్వాడ అనేది భారత ప్రభుత్వం ఏటా 15 రోజుల పాటు నిర్వహించే జాతీయ పోషకాహార అవగాహన ప్రచారం.ఇది ముఖ్యంగా గర్భిణీలు, పాలిచ్చే తల్లులు మరియు చిన్నారులలో పోషకాహార లోపాన్ని తగ్గించడం,ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడం మరియు పోషణ్ అభియాన్ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంపై దృష్టి సారిస్తుంది.సమతుల్య ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, 26వ వార్డ్ కౌన్సిలర్ అన్నం లావణ్య అనిల్ అన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా బుధవారం కోరుట్ల పట్టణంలోని 26వ వార్డు వినోబా రోడ్ అంగన్వాడి కేంద్రంలో పాలిచ్చే తల్లులకు, మహిళలకు శిశు పోషణ మరియు ఆరోగ్య సంరక్షణపై ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోషకాహారం పట్ల క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్య పరచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల బరువును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రిజిస్టర్లలో నమోదు చేస్తున్నామని, కిశోర బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించి తగు జాగ్రత్తలు సూచిస్తున్నామని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు మరియు కౌమార దశలోని బాలికలు ప్రభుత్వం అందించే పోషకాహార సప్లిమెంట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు వాణి, శారద, వార్డు మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# సైనిక్ స్కూల్‌కు ఎంపికైన జన్నారం విద్యార్థి



ప్రజాపక్షం/జన్నారం : జన్నానం మండల కేంద్రంలోని రాఘవేంద్ర లిటిల్ హన్స్ పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థి కొత్త సహస్ర అనే విద్యార్థి 2026–27 విద్యా సంవత్సరానికి గాను తిరుపతిలోని సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబర్చి ఎంపికయ్యారు. సైనిక్ స్కూల్ ఆరవ తరగతి ప్రవేశపరీక్ష ఫలితాలలో రాఘవేంద్ర లిటిల్ హన్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్, జన్నారం నుండి కొత్త సహస్ర సైనిక్ స్కూల్ తిరుపతికి ఎంఫిక కావడం పాఠశాలకు గర్వకారణంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర గ్రూప్స్ అధినేత ఎర్ర చంద్రశేఖర్ మాట్లాడుతూ, తమ పాఠశాలకు చెందిన కొత్త సహస్ర సైనిక్ స్కూల్ ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. తమ పాఠశాల నుండి ఇప్పటి వరకు అనేక మంది విద్యార్థులు నవోదయ, గురుకుల సైనిక్ స్కూల్‌లతో పాటు ఇతర పోటీ పరీక్షలలో సీట్లు సాధించడం హర్షనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎర్ర సంతోష్, అకాడమిక్ డీన్ హేమలత షిండే, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, శనిగారపు పోశన్న, కొత్త శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థిని అభినందించారు.

# నల్లమాస్క్‌లతో ఆర్టిజన్, అన్మాన్‌ల నిరసన




ఎనిదవ రోజు కొనసాగుతున్న సమ్మె

ప్రజాపక్షం/మెట్‌పల్లి : విద్యుత్ శాఖ లో అర్టిజన్, అన్మాన్‌గా విధులు నిర్వహిస్తున్న తమకు విధ్యుత్ శాఖ లో ఒకే సంస్థ ఒకే రూలు విధానం అమలుకోసం టివి ఎఈ జెఎసి జగిత్యాల జిల్లా ఇచ్చిన పిలుపు మేరకు కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె ఎనిదవ రోజుకు చెరింది.బుధవారం మెట్‌పల్లి డివిజన్ లోసమ్మెలో భాగంగా కార్మికులు నల్లటి మాస్కులతో మౌన దీక్ష చేపట్టారు. ఈసందర్భంగా సమ్మె శిబిరం లో ఇప్పటివరకు జరిగిన ప్రమాద చిత్రమాలిక దృశ్యల ప్లెక్సీ లను ఎర్పాటు చేసుకున్నరు. ఈసందర్భంగా కార్మికులు మాట్లాడుతూ ప్రభుత్వం న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క కార్మికుడు సమ్మెలోకు రావడం జరిగిందిమని, ప్రధాన సంఘాలైన, ట్రేడ్ యూనియన్ల మద్దతు పూర్తిస్థాయిలో మా కార్మికుల పక్షాన ఉన్నాయని. తీర్చలేని కోరికలు అడగడం లేదని. ఒకే సంస్థ ఒకే రూలు ఉండాలనేదే మా ప్రధమనమైన డిమాండ్, ప్రభుత్వం స్పందించకుంటే, ఉద్యమం తీవ్ర రూపంలో ఉద్యమాన్ని కొనసాగించడం జరుగుతుందన్నారు.మాకు కష్టానికి తగ్గ ఫలితం ఉండాలన్నదే మా ధేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. మమ్ములను టర్మినేషన్ బెదిరింపులకు లోను చేయకుండా ,మా సమస్యలు పరిష్కరించే దిశగా ఆలోచించాలన్నారు. సమస్యలు త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కో చైర్మన్ కాశెట్టి రాంబాబు, డివిజన్ అడ్వైజర్ తేలు పరమేశ్వర్ ,పాలడుగు రాజు, డివిజన్ చైర్మన్ సామల కోటేశ్వర్, డివిజన్ కో చైర్మన్ పిట్టల మహేష్, డివిజన్ కో కన్వీనర్ పాలడుగు రాజేందర్ ,డివిజన్ అన్మాన్ శ్రీకాంత్, రాజశేఖర్, గణేష్ , శరణ్య, రాధా, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



ప్రజాపక్షం/గొల్లపల్లి : రోడ్డు ప్రమాదాల్ల నివారణే" లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన ఆరైవ్ అలైవ్ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు,ధర్మపురి సీఐ ఎ.రామ్ నర్సింహారెడ్డి సూచనలతో గొల్లపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మండలంలోని చిల్వాకోడూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై ఎం.కృష్ణ సాగర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొని విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల ప్రాముఖ్యత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ,రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు హెల్మెట్ ,సీటు బెల్టు వాడకంతో సహా ట్రాఫిక్ నియమాలను పాటించాలని ,మద్యం తాగి వాహనాలు నడపరాదని ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అతివేగం ప్రమాదకరమని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన డ్రైవింగ్ చేయాలని పలు సూచనలు చేశారు.విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కూడా రోడ్డు నియమాలను పాటించేలా ప్రోత్సాహించాలని కోరారు . అదేవిధంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని తెలిపారు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామస్తులు, అధికారులతో కలిసి రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు .సర్పంచ్ తో పాటు వివిధ విభాగాల ఉద్యోగులు మహిళలతో గ్రామంలో రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేశారు . అనంతరం చిల్వాకోడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేఫ్ జోన్ స్కూల్ స్టిక్కర్లు అతికించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి తిరుపతి గౌడ్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ భాయి,ఉపాధ్యాయులు,ఆశా వర్కర్లు, కారోబార్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటిన బాల్యమిత్రులు మృతుడి కుటుంబానికి రూ.65 వేల ఆర్థిక సాయం

ప్రజాపక్షం/ఇల్లందకుంట: హుజురాబాద్ ఏరియా ఆస్పత్రిలో సెక్యూరిటీగా పనిచేస్తున్న ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన ముప్పు నరేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన బాల్యమిత్రులు నరేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం 1నిమిషం మౌనం పాటించారు. 2003–04 వరకు పదవ తరగతి సిరిసేడు ప్రభుత్వ పాఠశాలలో కలిసి చదివిన స్నేహితులు నరేష్‌తో పంచుకున్న జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. మాతో కలిసి ఆడి పాడి చదువుకున్న మంచి మనసున్న వ్యక్తిని కోల్పోవడం ఎంతో బాధాకరం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం బాల్యమిత్రులతో పాటు ఇంటర్, డిగ్రీ చదివిన తోటి మిత్రులు కలిసి రూపాయలు 65 వేల నగదును నరేష్ సతీమణికి అందజేశారు. నరేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఇకపై కూడా నరేష్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఎలాంటి సమస్యలు ఎదురైనా తోడుగా నిలుస్తామని మిత్రులు తల్లికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిసేడు గ్రామానికి చెందిన బాల్యమిత్రులు, ఇంటర్‌డిగ్రీ మిత్రబృందం పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు సన్మానం



ప్రజాపక్షం/కోరుట్ల : ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాలలకు చెందిన విద్యార్థులకు ఎన్. ఎన్. వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు శాలువలతో సన్మానించి, మెమొంటో బహుమతులు అందించారు. ఎన్.ఎన్. వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు అబ్దుల్ నయిం మాట్లాడుతూ ప్ర భుత్వ పాఠశాలలో, ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు పట్టుదలతో ఉన్నత ఫలితాలు సాధించాలని అన్నారు. ఎన్ ఎన్ వెల్ఫే ర్ అసోసియేషన్ అధ్యక్షులు అక్రమ్ మాట్లాడుతూ పేద విద్యార్థులు, ప్రభుత్వ కళాశాలలో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. విద్యార్థినీ విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల మార్గదర్శకం తల్లిదండ్రుల ప్రోత్సాహం కీలకమని తెలిపారు. పేద విద్యార్థుల కోసం భవిష్యత్తులో ఎన్.ఎన్ అసోసియేషన్ ద్వారా విద్యార్థులకు ఉన్నత స్థాయికి ఎదగడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఎండి మోసిన్, సోగ్రాభి, సీనియర్ పాత్రికేయులు అన్వర్ సిద్ధిఖీ, అడ్వకేట్ అనస్, నయీముద్దీన్ లెక్చరర్, ఎండి మోయిజ్, ఎండి షాహిద్, అఫ్రోజ్, స్థానిక పాత్రికేయులు, ప్రముఖులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్యకర్తలతో సమావేశం అయిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

ప్రజాపక్షం/సారంగాపూర్ : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దశాబ్ద కాలం మనం కాంగ్రెస్ కొరకు కష్టపడ్డామని, కానీ ఫలితాలు పొందలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం మనల్ని పొమ్మన లేక పొగపెట్టిందని అన్నారు. మనం ఇక్కడ ఆశించిన ఫలితం పొందకపోయినప్పటికి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుకు ఎకరానికి ఒక పంటకు ఐదు వేల చొప్పున రైతు బంధు ఇచ్చిన ఘనత కేసిఆర్‌దే అన్నారు. టిఆర్‌ఎస్ పదివేలు ఇచ్చింది, తాము పదిహేను వేలు ఇస్తామని చెప్పేసరికి ప్రజలు నమ్మి కాంగ్రెస్‌కు ఓటు వేశారని అన్నారు. రుణ మాఫీ వచ్చిన వారికి రాని వారికి రాలేదని గుర్తు చేశారు. భూమి లేని రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఇస్తామని చెప్పి, దరఖాస్తులు కూడా స్వీకరించినా కూడా ఇంతవరకు ఎవరికి ఇవ్వలేదన్నారు. భూమి ఉన్న రైతు బాధపడుతుండు, భూమిలేని కూలీ బాధపడుతున్నాడని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రయివేట్ లిమిటెడ్ కంపేని అయిపోయిందని అన్నారు. రేవంత్ రెడ్డి పోవాలి కేసిఆర్ రావాలి, కాంగ్రెస్ పోవాలి బిఆర్‌ఎస్ రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి భూక్యా సరళ, నాయకులు కొండ్ర రామచందర్ రెడ్డి, ఆకుల రాజారెడ్డి, ప్రసాద్ గౌడ్, సర్పంచ్ ఆకుల రమేష్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

## చలివేంద్రంను ప్రారంభించిన ఎస్ఐ ఉదయ్‌కిరణ్



**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండల కేంద్రంలో పద్మశాలి పట్టణ సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ ఉదయ్‌కిరణ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే సమ యంలో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేం ద్రాలు ఏర్పాటు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ముఖ్యంగా ప్రయాణి కులు, కూలీలు, విద్యార్థులు సాధారణ ప్రజ లకు తాగునీరు అందించడం గొప్ప సేవా కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ శాలి సంఘం మండల అధ్యక్షుడు సిహెచ్ గంగయ్య, పట్టణ అధ్యక్షుడు శెట్టిపల్లి కృష్ణ, ఉపా ధ్యక్షుడు కందుల రమేష్, గౌరవ అధ్యక్షుడు లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను సజావుగా నిర్వహణ



**ప్రజాపక్షం/ జనగామ :** ధాన్యం కొనుగోలు కేంద్రాలను సజావుగా నిర్వయించాలని జన గామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు కోసం జిల్లాలో 236 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగాలన్నారు. ధాన్యం కొనుగోళ్లపై బుధ వారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అద నపు కలెక్టర్ బెన్షాలోమ్‌తో కలిసి అధికారు లతో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు కోసం జిల్లాలో 236 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయ డం జరిగింద్రనాను. కొనుగోలు కేంద్రా ల్లో మౌలిక వసతులు కల్పించాలని సేకరించిన ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ రైస్ డెలివరీ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సరగా నిర్వయించాలన అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులు తమ పంటను సకా లంలో విక్రయించుకునేలా చర్యలు తీసుకోవా లన్నారు. తేమ శాతం, తూకం చెల్లింపుల విష యంలో పారదర్శకత పాటించాలన, ధాన్యం సేకరణలో ఎటువంటి అవకతవకలు జరగ కుండా పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాల న్నారు. టార్పిలిన్స్‌లు, గన్నీ బ్యాగులు సరి పడా అందుబాటులో ఉంచాలని, ధాన్యం కొనుగోల్లు పూర్తయిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించేలా వెంటనే చర్యలు తీసు కోవాలన్నారు. ఈ సమీక్షలో డెం సిఎస్ హథీరాం, ఆర్‌టిఓ శ్రీనివాస్‌గౌడ్, డిఒ అంబి కాసోని, డిసిఎస్ఒ పావని, అడిషనరల్ డిఆర్ డిఓ నూరుద్దీన్, డిసిఓ కోదండరాములుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులే రోడ్డు భద్రతా దూతలు

### ములుగు ఎస్‌పి కేకన్ సుధీర్ రాంనాథ్



**ప్రజాపక్షం/ములుగు :** విద్యార్థులే రోడ్డు భద్రత దూతలు అని ములుగు జిల్లా ఎస్‌పి కేకన్ సుధీర్ రామ నాథ్ ఐపిఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగా హన కార్యక్రమంలో భాగంగా ములుగు మండలంలోని బండారుపల్లి సోషల్ వెల్ఫేర్ స్కూల్, పస్రాలోని ఎస్ఎస్ గార్డెన్స్‌లో మెరిట్ స్కూల్, సెయింట్ మేరీస్ హైస్కూల్ విద్యార్థులతో ఎస్‌పి అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చారు. 1200 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ అవగాహ నలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ తన ఇంట్లోని పెద్దలకు, పక్కింటి వారికి, తమ స్థానిక ప్రాంతాల్లోని వ్యక్తులకు రోడ్డు భద్రతా నియమాల గురించి తెలియజేయాలని సూచించారు. ఎస్‌పి మాట్లా డుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పని సరిగా పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని, వారి కుటుంబ సభ్యులు వారి కోసం ఇంట్లో ఎదురుచూ స్తున్నారని పేర్కొన్నారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపకూడదని, సీట్ బెల్టు ధరించాలని, వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగిం చకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి, ములుగు సిఐ సురేష్, ఎస్ఐ బుట్ట చంద్ర శేఖర్, పాఠశాల సిబ్బంది పాల్గొనగా, పస్రా నందు పస్రా సిఐ దయాకర్, పస్రా ఎస్ఐ తాజుద్దీన్, అంజనేయులు, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# భూక్య జంపన్న సేవలు జిల్లాకు ఆదర్శం

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి



**ప్రజాపక్షం/ములుగు :** భూక్య జంపన్న సేవలు జిల్లాకు ఆదర్శమని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు అన్నారు. ములుగు జిల్లా యువతీ యువకుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు భూక్య జంపన్న 4వ విడత మెగా జాబ్ మేళా మంగపేట మండల కేంద్రంలో బుధ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బిఆ ర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌బాబు మాట్లాడుతూ జంపన్న తీసుకుంటున్న ప్రతి అడుగు అభినందనీయం, వరుసగా జాబ్ మేళాలు నిర్వహిస్తూ వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం గొప్ప విషయమని, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాలని ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు యువతీ యువకులు స్థానిక ప్రజలు మాట్లాడుతూ ఇటువంటి నాయకులే నిజమైన ప్రజా సేవకులని, మాటలకే పరిమితం కాకుండా పను లతో ముందుండే భూక్య జంపన్న లాంటి వారే లీడర్‌గా రావాలని అభిప్రాయపడ్డారు. ఆయన సేవలు మరింత విస్తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీర్ రావు, తాటి కృష్ణ, చిట్టిమల్ల సమ్మయ్య, కొమరం ధనలక్ష్మి, సిద్దం లక్ష్మణరావు, తుక్కని శ్రీనివాస్, కూర్బన్ అలీ, యలవర్తి శ్రీనివాసరావు, సత్యనారాయణ, చారి, అయూబ్, కాటూరి సుగుణ, స్థానిక నాయకులు ఎంపెల్లి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గోవిందరావుపేటలో బాలామృతంపై తప్పుడు ప్రచారం

**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** గోవిందరావుపేటలో చిన్న బాబు మరణించిన దాని గురించి అంగన్వాడీకి వచ్చిన బాలామృతం అని తప్పుడు ప్రచారం చేస్తూ అంగ న్వాడీ టీచర్లు, హెల్పర్లు, లబ్ధిదారుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తు న్నారు దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనిన్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కె. సరోజన, కె. సమ్మక్క అన్నారు గత 20 సంవత్సరాల నుండి వచ్చే బాలామృతం పిల్లల ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయడానికి ఇచ్చే బాలామృతాన్ని ఇలా తప్పుడు ప్రచారం చేస్తూ లబ్ధి దారులు పిల్లలను కూడా భయభ్రాంతులకు గురి చేసే విధంగా చేస్తున్నారు. ఇలాంటి ప్రచారాలు చేసే ముందు నిజ నిజాలు తెలుసుకొని ప్రచారం చేస్తే బాగుంటుంది అంగన్వాడీ టీచర్లుగా మేము ఈ విషయాన్ని ఖండిస్తు న్నాము ఐసిడిఎస్ అంటేనే పిల్లలకు తల్లులకు గర్భిణీ, బాలింతలు, కిశోర బాలికల అందరికీ అది ఒక పుట్టినిల్లు లాంటిది. అలాంటి వాళ్లకు సేవలందించే అంగన్వాడీ టీచర్లను, హెల్పర్లను ఇలా మనోభావాలు దెబ్బతీసే విధంగా కొంతమంది వ్యవహరిస్తున్నారు లబ్ధిదారులు



అసలు పిల్లలకు బాలామృతం పెట్టాలా వద్దా అని కూడా ఈ రోజు తల్లులు ఆలోచించే పరిస్థితిలో ఉన్నారు బాలా మృతం అంటేనే ఆరు నెలల నుండి మూడు సంవత్సరా లకు పిల్లలకు అది ఎంతో ఆరోగ్యాన్ని అభివృద్ధి చేస్తుంది అప్పుడే పిల్లగాడు కండరాల మానసిక శారీరక అభివృద్ధి కి మా బాలామృతం పోషకాహారం ఎంతో తోడ్పడుతుం దని గవర్నమెంట్ తీసుకు వచ్చిన దాన్ని మేమెంతో జాగ్ర త్తగా తల్లుకు అవేర్‌నెస్ కల్పించి, దాని ఏ విధంగా మేము చెప్పి దాన్ని భద్రంగా ఉంచే పదార్థాన్ని ఈ రోజు విషప దార్థంగా ప్రచారం చేసి ఇబ్బంది పెట్టడం సరైనది కాదన్నారు.

# ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికపై నేడు సమావేశం

### ఎంపిడిఒ ఎం. మమత



**ప్రజాపక్షం/గోవిందరావుపేట :** మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు పై కీలక సమావేశం నేడు నిర్వహించనున్నారు ఈ మేరకు మండల ప్రజా పరిషత్ అభి వృద్ధి అధికారి ఎం మమత తెలిపారు ములుగు జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు ఈ సమావేశం ఏప్రిల్ 16 న ఉదయం 10 గంట లకు గోవిందరావుపేట రైతు వేదికలో జరగనుంది మండ లంలోని అన్ని శాఖల నోడల్ అధికారులు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఈ సమావేశా నికి హాజరై 99రోజుల కార్యచరణ ప్రణాళిక అమలు పై సమగ్రంగా చర్చించనున్నారు ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాల పురోగతి గ్రామ స్థాయిలో అమలు జరుగు తున్న పనుల పై సమీక్షతో పాటు భవి ష్యత్ కార్యాచరణ పై దిశానిర్దేశం చేయ నున్నారు అందువల్ల మండల స్థాయి అధికా రులు ప్రజా ప్రతినిధులు సంబంధిత శాఖల సిబ్బంది అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని అధికా రులు సూచించారు.

## అదనపు కలెక్టర్ (రెవన్యూ)గా రాములు బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా వి.రాము లు బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా నస్పూర్ సమీకృత జిల్లా కార్యా లయాల భవన స ముదాయం లోని కలెక్టర్ చాంబర్‌లో ఆయన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. మంచిర్యా ల జిల్లా అదనపు కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన రా ములు తమ విధులను అధికారుల సమన్వయంతో నిర్వహించాలని కోరారు.

## ట్రాఫిక్ పోలీసులకు చిన్నారుల వినూత్న కృతజ్ఞతలు




**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** నిత్యం ట్రాఫిక్ క్రమబద్ధీకరించ డంలో నిమగ్నమైన పోలీసు శాఖ అధికారులను, సిబ్బందిని బుధ వారం వినూత్న రీతిలో మంచిర్యాలకు చెందిన ఎథిక్ అకాడమి పాఠ శాల విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారులు తమ చేతులతో తయారు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్, ట్రాఫిక్ నిబంధనలను స్వయంగా పోలీసులకు అందజేసి అభినందనలు తెలిపారు. ఇటీవల ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ చిన్నారుల విద్యకు కొత్త దిశను చూపిస్తున్నా యని ఈ నేపథ్యంలోనే తమ పాఠశాల యాజమాన్యం వినూత్నంగా పోలీసుశాఖకు చిన్నారుల ద్వారా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పాఠ శాల డైరెక్టర్ చరణ్‌రెడ్డి తెలిపారు. పిల్లలకు నేర్చుకోవడం అనేది జీవి తంతో అనుసంధానం అయినప్పుడే మరింత ప్రనావవంతంగా ఉంటుందని తెలిపారు. సిగ్నల్స్ ద్వారా తరగతుల్లో నేర్చుకున్న విషయం ఇప్పుడు ప్రత్యక్ష అనుభవంగా మారిందన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మి రెడ్డి, ఎఎస్ఐ సలీమ్ , ఉపాధ్యా యులు పాల్గోన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాలపై అవగాహణ కార్యక్రమం



**ప్రజాపక్షం/జన్నారం :** అగ్ని ప్రమాదాలపై ప్రజలు విస్తృతంగా అవగాహణ కలిగి ఉండాలని జన్నారం ఫైర్ అధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం జన్నారం అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా మండలంలోని పలు ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలపై అవగాహణ కార్యక్రమాలను నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగ్ని ప్రమా దాల నివారణకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటిం చాలని సూచించారు. ప్రధాన కూడళ్ళు, అంబేద్కర్ విగ్రహం సమీ పంలో దుకాణాలు తదితర ప్రాంతాలలో పోస్టర్లు, కరపత్రాలు, స్టిక్కర్లు పంపిణీ చేసి ప్రజల్లో అవగాహణ కల్పిస్తున్నట్లు తెలిపారు. గృహాలలో షాపులలో ఎలక్ట్రిక్ పరికరాలు, ఎల్‌పిజి గ్యాస్ వినియోగ సమయంలో భద్రతా నియామాలను పాటించాలని అన్నారు. అదేవి ధంగా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని మంటలను అదుపులోకి తీసుకు రావడంలో ఫైర్ సిబ్బంది ఉపయోగించే పరికరాల వినియోగ విధా నాన్ని ప్రజలకు ప్రత్యక్షంగా చూపిస్తు అవగాహణ కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఎస్.రవీందర్ రెడ్డి, డి.చంద్రశేకర్, వై.వినోద్, పి.ప్రశాంత్, బి.శ్రీకాంత్, బి.ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.